


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం

బాపట్ల

గురువారం | 4 సెప్టెంబరు 2025 | పేజీలు 8





సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించి ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకో వాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. బుధవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సమావేశం నిర్వహించారు. ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం, డి ఆర్ డి ఏ -వెలుగు వారు సమన్వయంతో ప్రతి మం డల కేంద్రంలో, జిల్లా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. పురుగుమందు అవశేషాలు లేని ఆరోగ్యకరమైన ఆకుకూరలు, కూరగాయలు, ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనెలు, మొదలగు గృహ వినియోగానికి అవసరమైన అన్ని ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల నుండి సేకరించి ఈ కేంద్రం లో విక్రయించాలని ఆయన తెలిపారు. విత్తనం విత్తిన నుండి పంట ఇంటికి వచ్చేవరకు ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలకు రైతు సాధికార సంస్థ ద్వారా ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ పొందిన వారి నుండి మాత్రమే ఈ ఉత్పత్తులను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమాల అమలుకు డి.ఆర్.డి.ఏ, వెలుగు, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖ అందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ సంక్షిప్త మార్గదర్శిని, ప్రకృతి వ్యవసాయ విధానాల కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఉద్యానవన శాఖ అధికారి ఫేక్ కలీం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్, ప్రకృతి వ్యవసాయ విభాగం అడిషనల్ డి పి యం జె. మోహన్, డి ఆర్ డి ఎ డి పి యం సరిత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీలు బలమైన పోషకాహారం తీసుకోవాలి

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: గర్భవతులు బలమైన పోషకాహారాన్ని తీసుకోవాలని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని ఏ లక్ష్మీదేవి అన్నారు.బుధవారం మోపర్రు అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సామాజిక వేడుకలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతి మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. ముఖ్యంగా వైద్యుల సలహాలను పాటిస్తూ ఆకుకూరలు, మాంసకృత్తులు ఉండే పదార్థాలను తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రం ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పౌష్టిక పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యుల సూచనలతో టీకాలు వేయించుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ పరిధిలో గల గర్భవతుల పేర్లను నమోదు చేసి వైద్య సహాయ అందించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం గర్భవతులకు సిడిపిఓ లక్ష్మీదేవి చేతుల మీదగా సీమంత కార్యక్రమాలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మోపరు సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు లీలావతి,ఉషారాణి,రాజకుమారి, గర్భవతులు పాల్గొన్నారు.



## సమరసత సేవా ఫౌండేషన్ సత్సంగ్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: హిందూ ధర్మం శ్రేష్టమైనది అని హిందూ ధర్మ ప్రచారక్ జంజనం హేమ శంకరరావు అన్నారు. బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమ శంకరరావు అధ్యక్షతన బుధవారం సమరసత సేవా ఫౌండేషన్ సత్సంగ కార్యక్రమం 5 వ వార్డు వెలగా వారి వీధి సీతారాం మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని ధర్మాలలో హిందూ ధర్మం శ్రేష్టమైనది అని అలాంటి ధర్మాన్ని హిందువుల లో కుల భేదాలు లేకుండా ఐక్యత సాధిస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ సీతారామ మందిరంలో ఏకాదశి నగర సంకీర్తన సత్సంగము నిర్వహించారు. బాపట్ల నగర ధర్మ ప్రచారక్ మోదడుగు సూరిబాబు, మహిళా కార్యకర్తలు కత్తి లక్ష్మి, నార్ని పద్మకుమారి, మానం అన్నపూర్ణ, పెండ్యాల ప్రవీణ, తాగిరిశ పద్మశ్రీ, మెట్ల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రోజారమణి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం, వెల్లటూరు గ్రామంలోనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఎల్ ఇ) ప్రధానోపాధ్యాయురాలు ఓలేటి రోజా రమణి బాపట్ల జిల్లా విద్యాశాఖ వారు ప్రకటించబడిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2025నకు గాను ఓలేటి రోజా రమణి ఎంపిక అయ్యారు.అవార్డును ఈనెల 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఓలేటి రోజా రమణి జిల్లా అధికారుల చేతుల మీదుగా అందుకోనున్నారు.ఈ సందర్భంగా వారికి భట్టిప్రోలు మండల విద్యాశాఖ మరియు ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు తమ అభినందనలు తెలియజేశారు.

## వైసిపి నాయకులు లవకుమార్‌కు మాతృవియోగం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోగంటి లవ కుమార్ మాతృమూర్తి కోగంటి విజయలక్ష్మి(65)బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విజయలక్ష్మి మృతి పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ సంతాపాలను తెలియజేశారు.పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వరికుటి అశోక్ బాబు,మండల పార్టీ అధ్యక్షులు దాది సుబ్బారావు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు, డిసియంయస్ మాజీ చైర్మన్ గాజుల మోహన్,ఎంపీపీ ఎలమాటి మోహనరావులు సంతాపం వెలిబు చ్చారు.పార్టీ నాయకులు డి మేరీస్ బాబు,గుమ్మడి దానియేలు మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు.

## తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగింత



రేపల్లె, మేజర్‌న్యూస్: స్కూల్ నందు విద్యార్థుల కదలికలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు గమనిస్తూ వారి ప్రవర్తన పై నిఘా ఉంచాలని డి.ఎస్. పి.ఆవుల శ్రీనివాసరావు సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపల్లె పట్టణంలోని 24 వ వార్డుకు చెందిన ఆవుల మంద శ్రీరాములమ్మ కుమార్తె 11 సంవత్సరాలు కరుణ ఈనెల రెండో తేదీ ఉదయం 12:30 గంటల సమయంలో పట్టణంలోని మున్సిపల్ ఆంధ్ర రత్న స్కూల్ నుండి బయటికి వెళ్లి ఇంటికి రాలేదు. ఈ విషయం స్కూల్ టీచర్ ఫోన్ ద్వారా తల్లి రాములమ్మకు తెలిపింది. వెంటనే రాములమ్మ రేపల్లె పోలీస్ స్టేషన్లో లో ఫిర్యాదు చేయగా పట్టణ సీఐ మల్లికార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు పట్టణ సీఐ మల్లికా ర్జునరావు పోలీసులను నాలుగు బృందాలుగా నియమించి బాలిక ఆచూకీ కోసం పట్టణంలో గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. ఆధునిక సాంకేతికను ఉపయోగించి. డిజిటల్ సీసీ కెమెరాల ద్వారా కొద్ది గంటల వ్యవధిలోనే తప్పిపోయిన బాలిక ఆచూకీ కనుగొని రేపల్లె పట్టణంలోని నేతాజీ నగర్ లోని సచివాలయం వద్ద ఉన్నట్లు పోలీసులు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు డిఎస్పి తెలిపారు. తప్పిపోయిన బాలికను పోలీస్ వారు వెతికి పట్టుకుని కొద్ది గంటల వ్యవధిలోనే తల్లిదండ్రులకు అప్పగించడం పట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి, డిఎస్పి శ్రీనివాసరావును పట్టణ సిఐ మల్లికార్జున రావును, కానిస్టేబుల్స్ రాంబాబు, వీరాంజనేయులు, పూర్ణచంద్రరావు, బుజ్జిబాబు, హెచ్. జి. బాలకృష్ణను అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ మల్లికార్జునరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డులో యూరియా కోసం రైతులు పడిగాపులు

రేపల్లె, మేజర్‌న్యూస్: పంట పండించి మనందరికీ ఆహారం అందించే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియా కొరత లేకుండా రైతులకు కావలసిన యూరియాను అందించాలని సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎమ్మెల్) నాయకులు గొట్టుముక్కల బాలాజీ, సిహెచ్. మణిలాల్, ఎం శోభారాణి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మార్కెట్ యార్డ్ లో గల వ్యవసాయ కార్యాలయం వద్ద రైతుల ఆందోళనకు వామపక్షాలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ గత వారంరోజులుగా రేపల్లె నియోజకవర్గం లోని రైతాంగానికి రేపల్లె మార్కెట్ యార్డులో యూరియా



అంధక పడిగాపులు పడుతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రేపల్లె మార్కెట్ యార్డ్ కి పట్టణ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి రైతులు యూరియా కోసం వరి పొలాలలో చేయవలసిన పనులు మానుకొని గంపెడాశతో యూరియా కొనుగోలు కొరకు ప్రభుత్వ సరఫరా చేస్తున్న యూరియాను తీసుకువెళదామని వస్తే మార్కెట్ యార్డ్ లో యూరియా సరఫరా చేసే గోడౌన్ తెరవకపోవడం ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం యూరి యా ఎప్పుడు వస్తుంది, యూరియా స్టాక్ ఉందా లేదా అని చెప్పే వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, లేరని కనీసం గోడౌన్ ముందు నోటీసు బోర్డు లోనైనా యూ రియా గురించి రాయకపోవటం విచారకరమన్నారు. రైతు లు వరి నాట్లు వేసి రెండు నెలలు గడుస్తున్నప్పటికీని రైతాం గానికి యూరియా అందించటంలో కూటమి ప్రభు త్వం విఫలమైందని, రైతులకు వెంటనే యూరియా అందిం చాలని, రైతులు నినాదాలు చేస్తూ మార్కెట్ యార్డులో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల ప్రజా ప్రతినిధులు,మండల అధికారులతో సమన్వయం చేసుకొని పార్టీలకతీతంగా గ్రామపంచాయతీలు అభివృద్ధి చేసుకోవాలని, ఎంపీపీ రావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశాలలో జరిగిన పంచాయతీ పురోగతి సూచిక శిక్షణా కార్యక్రమం నందు ఎంపీపీ పాల్గొనీ మాట్లాడుతూ ప్రస్తుతం సచివాలయాల ఏర్పాటుతో గ్రామస్థాయిలో అన్ని శాఖల అధికారులు ఉన్నారని,ఆయా వెబ్ సైట్ నందు ఆయా శాఖలకు సంబంధించి సరైన సమాచారం పొందుపరిచి,ఈ పంచాయతీ పురోగతి సూచిక నందు పంచాయతీలకు అవార్డులు వచ్చేలా చూడాలన్నారు. ట్రైనింగ్ కార్యక్రమమునకు అధిక సంఖ్యలో సర్పంచులు మరియు ఎంపీటీసీ సభ్యులు హాజరు కావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తిరువీధుల ఉదయభాస్కరి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కౌతరపు పిచ్చయ్య శాస్త్రి,మండలంలోని గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,కోఆప్షన్ సభ్యులు,మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి: మన్నేపల్లి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో ఏర్పాటు చేసినటువంటి గణేష్ విగ్రహాలకు గురువారం జరగనున్న నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరుపుకుని విజయవంతం చేయాలని మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మన్నేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ గణేష్ విగ్రహాలను మండపాలలో నెలకొల్పి గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష పూజలు నిర్వహించి గురువారం నిర్వహించే నిమజ్జన ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహ ఉత్సవ కమిటీ ప్రతినిధులు నిర్వాహకులు ప్రజలు వివాదాలు లేకుండా ఐకమత్యంగా అన్నిజాగ్రతలు తీసుకుని ముఖ్యంగా విద్యుత్తుతీగెలు చూసుకుని ప్రశాంతంగా నిమజ్జనానికి వెళ్లాలన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనికాళ్ళపల్లె అంగన్వాడీ కేంద్రం నందు ప్రతినెల మొదటివారంలో నిర్వహించే అన్నప్రాసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపరవైజర్ దేవకృపావరం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, అంగన్వాడీ టీచర్ షేక్ షహనాజ్ గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఈ సందర్భంగా సూపరవైజర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు శక్తివంతమైన పోషకాలు కలిగిన పౌష్టికాహారం అందిస్తున్నట్లు అదేవిధంగా పిల్లలు, బాలింతలు,గర్భవతులు ఆరోగ్యవంతంగా ఉండటానికి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రత్యేక పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపి చిన్నారులకు అన్నప్రాసన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవకృపావరం, భారతి, షహనాజ్, ఆలేఖ్య, తల్లులు, పిల్లలు ఉన్నారు.

## మంగమూరు, ఏనికపాడు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ ఏర్పాటు

### ఆర్ఎం సత్యనారాయణ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగ మూరు, ఎనికపాడు, ఏలురోరి వారిపాలెం గ్రామాలకు మంగళ వారం నుండి ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసినట్లు ఒంగోలు ఆర్ఎం జి.సత్యనారాయణ బుధవారం తెలిపారు. గతంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఒంగోలు నుండి వయా మంగమూరు మీదగా ఏలూరుపాలెంకు రోజు మూడు తిప్పులు, అలాగే ఒంగోలు నుండి మంగ మూరు మీదుగా ఏనికపాడు గ్రామానికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు తిప్పులు నడుపుతు న్నట్లు ఆర్ఎం సత్యనారాయణ తెలిపారు. తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఉత్తమ టీచర్‌గా సరోజిని ఎంపిక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన దాంట్లో ప్రకాశం జిల్లా లోని వెలిగండ్ల మండలంలో పరిధిలోని మొగులూరు జిల్లా పరిషత్ హైస్కూల్ల్ నందు ఎస్సే ఫిజిక్స్ టీచర్‌గా పని చేస్తున్న బి.సరోజినీని ఎంపిక చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినది. ఈ అవార్డు బెస్ట్ అవార్డు రావడంతో పట్ల ఆ గ్రామ ప్రజలు ఉపా ధ్యాయ బృందం ప్రత్యేకంగా ఆమెకు అభినందనలు తెలిపారు.

# గణపతిని దర్శించుకున్న నాయకులు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని మెయిన్ రోడ్డు రామాలయం వద్ద నెలకొల్పిన గణేష్ విగ్రహం వద్ద స్థానిక యస్ఐ యం.వి.నాయక్, మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా గణేష్ విగ్రహ ఉత్సవ కమిటీ ప్రతినిధులు యస్ఐను నాయకులను ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు యన్.సి.మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, గ్రంధి హేమసుందరం, ఇండ్ల వెంకటసత్యం, మన్నేపల్లి సురేష్, యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, ఏ.రామకృష్ణంరాజు, కోనంగి వెంకటకొండయ్య, బోయిన మాలకొండయ్య, పి.రవిచంద్ర, యస్.పీరయ్య నాయుడు, బోయిన రాయుడు, యం.కృష్ణ, జి.సాయి, స్థానికులు పాల్గొన్నారు.

## ఓబులక్కపల్లి పాఠశాలలో ఒకేషనల్ ల్యాబ్ ఏర్పాటు






పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఓబులక్కపల్లి ఉన్నత పాఠశాల యందు ఒకేషనల్ (వృత్తి విద్య) ల్యాబ్‌ను పెద్దారవీడు మండల విద్యా శాఖాధికారి ప్రగడ శ్రీనివాసులు ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఒకేషనల్ ట్రేడ్లు ఎలక్ట్రానిక్స్, రిటైల్, హెల్త్‌కేర్ ఉన్నాయని, మండలంలో ఓబులెక్కపల్లె ఉన్నత పాఠశాల 500 మంది విద్యార్థులతో ఉన్నందున పీఎం సిరి పాఠశాలగా ఎంపికైనదని, పిఎం సిరి పథకము ద్వారా సమకూర్చబడిన రూ.4,50,000లు విలువ గల పరికరాలతో ఒకేషనల్ ల్యాబ్ ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ వృత్తి విద్య ద్వారా విద్యార్థులు తమ కెరీర్ ను మెరుగుపరుచుకోవాలని సాంకేతికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ముండ్లమూరులో రిలే దీక్షలు




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మండలములో గురువుగారు రిలే దీక్ష చేపట్టనున్నట్లు టిడిపి నాయకులు బేతపూడి రామారావు తెలిపారు. తాళ్లూరు ముండ్లమూరు మండలాలను కొత్తగా ఏర్పాటు అయ్యే మార్కాపురం మార్కాపురం జిల్లాలో కలుపుతారని ఆ విధంగా కలిపి ప్రజలకు ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. ముండ్లమూరు తాళ్లూరు మండలాలను ఒంగోలు జిల్లాలోనే కొనసాగించాలని గురువారం రిలే దీక్ష చేపడుతున్నట్లు రామారావు తెలిపారు. తాళ్లూరు ముండ్ల మూరు మండలాలు ఒంగోలుకు 50 కిలోమీటర్ల లోపే ఉంటాయని మార్కాపురం అయితే 100 కిలోమీటర్లు పైనే ఉంటుందని ఆయన అన్నారు. రెండు మండలాల ప్రజల సౌకర్యార్థం ఒంగోలు జిల్లాలోని కొనసాగించాలని ఆయన కోరారు.




## చీమకుర్తికి చేరుకున్న ఎస్ఎఫ్ఐ సైకిల్‌యాత్ర

చీమకుర్తి, మేజర్‌న్యూస్: విద్యా పరిరక్షణ సైకిల్ యాత్ర ఏడవ రోజు ఉప్పలపాడు నుండి మొదలై చీమకుర్తికి చేరుకుంది. మొదటగా బాలుర ఎస్సీ హాస్టల్ మరియు బీసీ హాస్టల్‌ను సందర్శించి అందులోని పిల్లలను హాస్టల్లోని సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అక్కడినుండి ర్యాలీగా మొదలై ఎంఎస్ఆర్ జూనియర్ కాలేజీలో 200మంది విద్యార్థిని, విద్యార్థులతో మీటింగ్ ఏర్పరచడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సి.హెచ్.వినోద్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం వలన చదువుకునే విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గురించి తెలియజేశారు. ఇప్పటికీ కూడా తల్లికి వందనం అందని వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి జి.దేవరాజు మాట్లాడుతూ ఈ సైకిల్ యాత్రలో భాగంగా చీమకుర్తి మండల కమిటీ చీమకుర్తిలోని హాస్టల్లో సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చీమకుర్తి మండల ఉపాధ్యక్షుడు ఈ శ్రీకాంత్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు జి.వి.కొండారెడ్డి, బాలకోటయ్య, పూసపాటి వెంకట్రావు, పల్లాపల్లి ఆంజనేయులు, చిన్నపురెడ్డి డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బాబు, యాత్ర నాయకులు సిహెచ్ వినోద్, వీరాస్వామి,కె విజయ్ పాండురంగారావు, గంగాంజి, ఆనంద్,అశోక్,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహార వారోత్సవాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్., ఆధ్వర్యంలో సీడీపీవో పి.ఆర్., ఇవాంజెలిన్ అధ్యక్షతన ఈనెల 1 వతేది నుండి 7 వ తేదీ వరకు పౌష్టికాహార వారోత్సవాలు చీమకుర్తి మండలంలోని మువ్వ వారి పాలెం పల్లామల్లి బుధవాడలలో పౌష్టికాహార వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సి.హెచ్.శైలజ, పి.నాగలక్ష్మి, కె.దేవసేన మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వచ్చే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్కె లు.,ఏ. ఎన్. ఎం.లు ఆశా వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు మరియు తల్లులు పాల్గొన్నారు




## క్షయ వ్యాధి నివారణపై అవగాహన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ గంగా స్టోన్ ఎక్స్పోర్ట్ పరిధిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి టీబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వ్యాధి నివారణకు తీవ్రస్థాయిలో కృషి చేయాలని వ్యాధి నివారణ అధికారి డాక్టర్ శ్రీవాణి, అర్బన్ పిఎస్‌సి వైద్య అధికారి డాక్టర్ బేబీ., టీబీ సూపర్వైజర్ బాల పరశు రాం, గంగ స్టోన్ ఎక్సపోర్ట్ పరిధిలో గోగినేని వెంకటేశ్వర్లు., అహ్మద్ భాష గారు గోగినేని నాగయ్య, చలువాది బద్రి నారాయణ, కాట్రగడ్డ రమణయ్య, గోగినేని చందు., గోగినేని భాస్కర్, వంశీ, కే శ్రీకాంత్ టీబీ అలెర్ట్., డాక్టర్ అమీరా రెహమాన్ ఖాన్ రమేష్., ఎలీషా., ప్రదీప్., జి సుబ్బారావు సునీల్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది**

ప్రకాశం జిల్లా కురిచేడు మండలంలోని D.No.5-33, రామాలయం బజారు, వెంగాయపాలెం కాపురస్తులు **వూట్ల లక్ష్మీ నారాయణ గారి కుమారుడు సాయికుమార్** పేరు మీద కల ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. **Z6901819 (12.07.22 టు 11.07.2032 వరకు)** ది. **03.09.2025** **పేర్నమిట్ట** నుండి **ఒంగోలు** వెళ్తుండగా పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కావున దొరికిన వారు కింది నెంబరుకు గాని పోలీస్‌స్టేషన్‌లో గాని తెలియజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

**ఫోన్: 6309626752**

## దివ్యాంగ విద్యార్థులకు యుడిఐడి కార్డు కచ్చితం : ఎంఈఓ ఇందిరా ప్రసాద్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: స్థానిక భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును ఎంఈఓ పరిశీలించి హాజరైన దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులతో ఆమె మాట్లాడారు. 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థుల భత్యాల కోసం పేర్లు నమోదు తెలియజేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ఎస్కార్ట్, ట్రాన్స్పోర్ట్, గర్ల్స్ స్టైఫండ్ అలవెన్స్ అందించబడుతుంది. ప్రభుత్వ, ప్రభుత్వ-సహాయక పాఠశాలల్లో చదువుతున్న వారికి మాత్రమే ఈ ప్రయోజనం వర్తిస్తుంది. నెలకు 600 రవాణా భత్యం, గృహ ఆధారిత విద్య భత్యం నెలకు 300, బాలికలకు స్టైపెండ్ ప్రతినెల 200 డిపిటి పద్ధతి ద్వారా విద్యార్థుల అకౌంట్లో అన్ని అలవెన్స్‌లు పది నెలల పాటు అందించటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ వి.అంకరావు, హెచ్‌యం పూర్ణయ్య, రంజిత్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సేవారత్న అవార్డుకు మహబూబ్‌వలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలికి రాష్ట్ర స్థాయిలో సేవా రత్న అవార్డుకు ఎన్నికైనట్లు ప్రజాసంకల్ప వేదిక జాతీయ కమిటీ ఆహ్వాన పత్రిక పంపించారని షేక్ మహబూబ్ వలి తెలిపారు. ఈ నెల 7వ తేదీన కడపలో జరగనున్న కార్యక్రమంలో అవార్డు ప్రదానం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## డాక్టరేట్ పట్టా పొందిన విద్యామణి



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: కె.వి.ఆర్, కె.వి.ఆర్ , ఎం కె ఆర్ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు ఉప్పల పాటి విద్యామణికు డాక్టర్ పట్టా పొందారు.మండలంలోని ఖాజి పాలెం లో గల కె.వి.ఆర్ కెవిఆర్, ఎంకెఆర్ కళాశాలలో పీజీ కెమిస్ట్రీ విభాగంలో అధ్యాపకు రాలుగా విధులు నిర్వహిస్తున్న ఉప్పలపాటి విద్యామణి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు డాక్టరేట్ పట్టా పొందారు. యూనివర్సిటీ ప్రొఫెసర్ డి రామచందన్ పర్యవేక్షణలో వర్గీకరించబడిన ఔషధ ముందు పదార్థాలు, ఉత్పత్తుల్లో ఉన్న మలినాలను ఏకకాల పరిమాణ కరణ కోసం ధ్రువీకరణ పద్ధతులు అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. కళాశాల కమిటీ ప్రెసిడెంట్ మంతెన నరసరాజు, కార్యదర్శి మంతెన శ్రీనివాస్ కుమార్, మంతెన వెంకట శివరామరాజు, మంతెన కృష్ణంరాజు, కళాశాల ప్రిన్సిపల్ టి శివప్రసాద్, బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఈ సందర్భంగా విద్యమణి కు శుభాకాంక్షలు తెలియజేశారు.


## యూరియా కృత్రిమ కొరత సృష్టించిన వారిపై పిడి యాక్ట్: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి స్పష్టం చేశారు. అక్రమంగా యూరియాను నిల్వ చేసి, కృత్రిమ కొరత సృష్టించి రైతులను భయభ్రాంతులకు గురిచేసే వారిపై పీడీ యాక్ట్‌తో సహా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



సెప్టెంబర్ నెలలో జిల్లాకు 6759 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రభుత్వం 6759 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసే దానికి సిద్ధంగా ఉన్నదని కలెక్టర్ వివరించారు. ఈ యూరియాలో 70 శాతం మార్క్‌ఫెడ్ ద్వారా, 30 శాతం ప్రైవేట్ డీలర్ల ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చామ న్నారు. రైతు సేవా కేంద్రాల వారీగా సాగు విస్తీర్ణం, యూరియా అవసరం, ప్రస్తుత నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి పంపాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ-పంట, భూ రికార్డులు, రైతుల ఆధార్ కార్డు ఆధారంగానే యూరియా పంపిణీ జరుగుతుందని ఆయన వెల్లడించారు. రైతు సేవా కేంద్రంలో అవసరానికి తక్కువ నిల్వలు ఉంటే, సమీపంలోని కేంద్రం నుండి వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ సమయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలు పర్యవేక్షణ తప్పనిసరని, దీనిపై మండల వ్యవసాయ అధికారి, తహసీల్దార్ నిరంతర పర్యవేక్షణ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీతో పాటు బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారులందరూ పాల్గొన్నారు. రైతులకు ఎరువులు అందడంలో సమస్యలు తలెత్తితే వెంటనే తెలియజేయడానికి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్ 8247040131 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# మహిళల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఆనందబాబు





వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మహిళ ల అభివృద్ధే ధ్యేయంగా,వారి సంక్షేమం కోసం కృషి చేసే బాధ్యత గా తీసుకున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దేనని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో సూపర్ సిక్స్-సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ నిర్వహించారు.సభకు వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి అధ్యక్షత వహించగా సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు.సూపర్ సిక్స్ పథకాల్లో నాలుగు పథకాలు మహిళలకు సంబంధించినవే నని గుర్తు చేశారు.డ్వాక్రా మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించేందుకు రూ 2,600 కోట్లు ఖర్చు చేయడం జరుగుతున్న దన్నారు.అదేవిధంగా తల్లికి వందనం పదకం ద్వారా 64 లక్షల మందికి పైగా రూ 15 వేల చొప్పున అందించామన్నారు.స్త్రీ శక్తి పథకం అమలుతో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు మహిళామ తల్లులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆనందబాబు పేర్కొన్నారు.డ్వాక్రా గ్రూపుల సృష్టికర్త చంద్రబాబు నాయుడు అని తెలియజేశారు. మూడు సిలిండర్లు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం తెలిపారు.గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని అహంకార పూరితంగా వ్యవహరించి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి తీరని నష్టం చేశారన్నారు.ఇది గ్రహించిన రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం పురోగతి సాధిస్తుందని గుర్తించి ఎన్నడూ లేని మెజారిటీతో 164 సీట్లతో కూటమి ప్రభుత్వానికి మద్దతునిచ్చారన్నారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా,మహిళల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వానికి మహిళలందరూ అన్నివేళలా అండదండగా ఉండాలని ఆనందబాబు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డ్వాక్రా గ్రూప్ మహిళలు ఎమ్మెల్యే ఆనందబాబును ఘనంగా సత్కరించారు.ముందుగా మేల తాళాలతో స్వాగతం పలికి సభాస్థలికి ఎమ్మెల్యే ఆనందబాబు ను మహిళలు సాధరంగా ర్యాలీగా తీసుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు వంగా సాంబిరెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,జనసేన పార్టీ జిల్లా సమన్వయకర్త,వేమూరు వ్యవసాయ పరపతి సంఘం చైర్ పర్సన్ ఊసా రాజేష్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,పార్టీ నాయకులు మైనే మురళీకృష్ణ,వాకా ఆనంద శేషుబాబు, డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్, శివారెడ్డి,గాజుల వెంకటసుబ్బయ్య,టిడిపి మహిళా నాయకురాలు పోకూరి మేరీ వర్ధిని,గవిని లక్ష్మీదుర్గ,డ్వాక్రా గ్రూప్ మహిళలు,టిడిపి మహిళా నాయకులు,కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఆయకట్టు రైతులకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దపట్టపుపాలెం జమ్మలచెరువు రైతులకు చాకిచర్ల గోగుల చెరువు ఆయుకట్టు రైతులకు శాశ్వత పరిష్కారం చూపిన కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పెద్దపట్టపు పాలెం, చాకిచర్ల పంచాయతీల పరిధిలోని జమ్మలచెరువు,గోగుల చెరువు కింద రైతులు వరి పంట సాగు చేసుకుంటు జీవనం సాగిస్తు న్నారు.గోగుల చెరువు కింద సుమారు 400 ఎకరాలు, జమ్మల చెరువు కింద సుమారు 700 ఎకరాలు సాగు చేస్తున్నారు. ఈ చెరువులకు పైనుంచి వచ్చే వర్షపు నీరు గోగుల చెరువుకి మాత్రమే సరఫరా అవుతుంది. గోగులు చెరువు నుండి జమ్మలచెరువుకు ఆ వర్షపు నీరు రావాల్సి ఉన్నందున ఈ విషయంపై గోగుల చెరువు రైతులకు జమ్మలచెరువు రైతులకు ప్రతి ఏడాది గొడవలు ఆనవా యితీగా మారింది. ఈ విషయంపై జమ్మల చెరువు రైతు లు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాగేశ్వర రావు పైనుంచి వచ్చే వర్షపు నీరు వేరే కాలువ ద్వారా జమ్మలచెరువుకి అందించాలని అధికారులకు సూచించారు. అధికారులు వెంటనే స్పందించి కాలువ మరమ్మత్తులు పూడిక పనులు ప్రారంభించారు. సుమారు 40 ఏళ్ల నుండి అధికా రులకు చెప్పిన పట్టిం చుకోలేదని రైతులు వాపో యారు. రైతుల పట్ల ఆపద్బాం ధవుడుల శాశ్వత పరిష్కారం అందించినందుకు జమ్మ లచెరువు ఆయుకట్ట రైతులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి క్లస్టర్ ఇంచార్జ్ ఆవల వాసు, నీటిపారుదల సంఘం ఉపా ధ్యక్షులు ఆవల శ్రీరాములు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తూపిలి రమేష్, ఆవల రఘు, వాయల పోలయ్య, పి.రామ్మూర్తి, ఏ.సోమయ్య, జమ్మల చెరువు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతి పొందిన వైద్యులకు సన్మానం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ వైద్యశాలలో పనిచేస్తూ సివిల్ అసిస్టెంట్ సర్జన్ నుండి డిప్యూటీ సివిల్ సర్జన్‌గా ప్రమోషన్ పొందిన డాక్టర్ ఆయేషా, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ నుండి డిప్యూటీ డెంటల్ సర్జన్‌గా ప్రమోషన్ పొందిన డాక్టర్ కుసుమలను బుధవారం కెఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వైద్యుల నిరంతర సేవలను,అంకితభావాన్ని గుర్తించి గౌరవించడం ఈ సన్మానం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఇలాంటి కార్యక్ర మాలు వారిని ప్రోత్సహిం చడమే కాకుండా, వారు చేసిన సేవలను గుర్తించడానికి, ప్రజల్లో వారిపై విశ్వాసాన్ని పెంచడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, హెడ్ నర్సు ఎం మునింద్రమ్మ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, మదర్ సేవా సమితి అధ్యక్షులు నాయబ్ రసూల్, పంచాయతీ సెక్రటరీ షరీఫ్, షేక్ సుమైల్, ఆర్ఎంపి డాక్టర్లు ఖాజా హుస్సేన్,పచ్చవ వెంకట చంద్రశేఖర్, నాగురబీ, ఎల్ఐసి నారాయణ, నాదెళ్ల నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

## యువతను శక్తిగా మార్చడమే చంద్రబాబు ధ్యేయం



దర్శి, మేజర్‌న్యూస్: యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి శక్తిగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొడ్డిపాటి లక్ష్మీ అన్నారు. పట్టణంలో మంగళవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారులకు వివిధ కంపెనీల హెచ్ఆర్లకు మాపై విశ్వాసంతో జాబ్ మేళాకు హాజరైన 612 మంది అభ్యర్థులకు డాక్టర్ లక్ష్మి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ జాబ్ మేళాకు సహకరించిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు, తల్లిదండ్రులకు, నియోజకవర్గ ప్రజలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జాబ్ మేళాలో చిన్న పెద్ద కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన రెండు వందల మంది యువతీ యువకులు ఆమె ప్రత్యేకంగా అభినందించారు. జాబ్ మేళాను విజయవంతం చేసినందుకు మరొకసారి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు డాక్టర్ లక్ష్మి తెలియజేశారు.

## ప్రైవేట్ స్కూలు బస్సు డ్రైవర్లు, క్లీనర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి: సిఐటియు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయం నందు గిద్దలూరు ఏరియా స్కూల్ బస్ డ్రైవర్స్, క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం ఎం.పిచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య పాల్గొని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జూన్ 24వ తేదీన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న వివిధ రంగాల కార్మికులకు, పని నైపుణ్యతను బట్టి వర్కర్‌కి కనీసం వేతనాలు అమలు చేయాలని మూడు కేటగిర్లుగా నిర్ణయించడం జరిగిందని దీని ప్రకారం ప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్న స్కూల్ బస్సు డ్రైవర్లకు, క్లీనర్లకు కనీస వేతనం కలెక్టర్ ఇచ్చిన సర్కులర్ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భూషణం, ప్రతాప్ రెడ్డి, బాబు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# 'స్త్రీ శక్తి' సూపర్ డూపర్ హిట్: ఎమ్మెల్యే కందుల







మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పిలుపుమేరకు 'స్రీ శక్తి' కార్యక్రమానికి వేలాదిగా మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొదటిగా దోర్నాల బస్టాండ్‌లోని అన్న స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు విగ్రహానికి మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి నాయుడు బజార్, అమ్మవారి శాల, గడియార స్తంభం నుండి తిరిగి దోర్నాల బస్టాండ్‌కు చేరుకొని అన్న విగ్రహం వద్ద ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి నాయకులు మోసం గ్యారంటీ అంటూ ప్రజల దగ్గరికి వస్తున్నారని మోసం చేసింది వైసిపి నాయకుల లేక మేమా అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో రోడ్లు గుంతల మయంగా మారాయని గత పాలకులు కనీసం ఒక్క తట్ట మట్టి అయినా రోడ్లకు పోసారా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేశామని నత పాలకులు శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నారని కానీ ఇంకా రెండు సంవత్సరాలు నిరంతరాయంగా పనిచేస్తేనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అవుతుందన్నారు. మేమంతా మిత్రపక్షలతో కలిసి మార్కాపురం ప్రత్యేక జిల్లా ఉద్యమం రెండు నెలల కాలం పాటు చేశామని కానీ రోడ్డును పోతూ వైసిపి నాయకులు నవ్విపోయారని కనీసం వైసిపి నాయకులు మార్కాపురం జిల్లా ప్రస్తావన తేవడానికి భయపడిపోయారని అన్నారు. ప్రజలు పచ్చిగా దగా చేసింది గత వైసిపి పాలకులు కాదా అని ప్రశ్నించారు. ఇచ్చిన మాటకు కట్టుబడ్డి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని ఇప్పటికే అన్నా క్యాంటీన్లను ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం నాణ్యంగా అందిస్తున్నామని,, పెన్షన్లను ప్రతి నెల ఒకటో తేదీ ఇంటింటికి వెడలి లబ్ధిదారులకు అందిస్తున్నామని, ఇచ్చిన మాట కట్టుబడి తల్లికి వందనం పేరుతో ఒక ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి 13వేల రూపాయలు అకౌంట్‌లో ఇప్పటికే జమ చేశామని గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇప్పటికే అమలు చేశామని మూడు విడతలుగా సంవత్సరానికి 20 వేల రూపాయలు ఇస్తున్నామని అన్నారు. స్త్రీలకు స్త్రీ శక్తి పథకం పేరుతో రాష్ట్రమంతా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. రాష్ట్రంలో యువతకు తొమ్మిది లక్షల ఉద్యోగాలు కల్పన ధ్యేయంగా అనేక మల్టీ నేషనల్ కంపెనీలను రాష్ట్రానికి తీసుకు వస్తున్నామని తద్వారా లక్షల మందికి ఉపాధి చేకూరుతుందని అన్నారు. వైసిపి పార్టీ అంటేనే మోసపు పార్టీ అని తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ మాటమీద నిలబడి పనిచేసే పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాలు వార్డుల నుంచి మహిళలు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేశారు.

## గొట్టిపాటి లక్ష్మీ దంపతులను సన్మానించిన సొసైటీ అధ్యక్షులు శివ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సింగన్నపాలెం పిఏసిఎస్ అధ్యక్షులు కోయ శివరామకృష్ణ గొట్టిపాటి లక్ష్మీదంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై ఎంతో నమ్మకంతో సింగన్నపాలెం సొసైటీ అధ్యక్షులుగా నియమించిన గొట్టిపాటి లక్ష్మీదంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సొసైటీ పరిధిలోని సింగన్నపాలెం పోలవరం శంకరాపురం గ్రామాల్లోని రైతులకు అందుబాటులో ఉండి రైతులు అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులను పూలమాలశాలువాతో సొసైటీ అధ్యక్షులు శివ సన్మానించారు.

## బాల్య మిత్రుడి కుటుంబానికి అండగా చిన్ననాటి మిత్రులు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఆపదలో వున్న స్నేహితుడి కుటుంబానికి కులమతాలకు అతీతంగా మేమున్నామనీ అంటూ ఆర్థిక సహాయం అందించి స్నేహాబంధనికి గొప్ప నిర్వచనంలా నిలిచారో ఓ చిన్ననాటి బాల్య మిత్రులు. వివరాల్లోకి వెళ్తే చిన్నగంజాం మండలం పెదగంజాం గ్రామానికి చెందిన కోమట్ల మల్లిఖార్జునరెడ్డి భార్య భ్రమారంబ గత కోంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిన కోమట్ల మల్లికార్జున రెడ్డి బాల్య మిత్రులైన 1980-81 చిన్నగంజాం జేడ్పి హైస్కూలు బ్యాచ్ మిత్రులు అందరూ కలసి యాభై వేల రూపాయలు సమాకుర్చారు. బుధవారం పెదగంజాం గ్రామంలోని మిత్రుని ఇంటికి వేళ్ళి కుమార్తె-అల్లుడైన శివపార్వతి-అయ్యప్ప లకు యాభై వేల రూపాయల చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి( అమలాపురం), కోమట్ల వెంకటరమణరెడ్డి, నరహరి కృష్ణరావు, చుండురి వెంకటేశ్వరావు, శిఖరం కోపయ్య,ఉలిచి సంబశివరావు, వలివేటి రాఘవరావు, కుంచాల శ్రీనివాసరెడ్డి, కె.జ్యోతి, అశ్విని, మెంట సురేష్, ఎన్.శంకర్, ఎల్.లలితా కుమారి, ఝాన్సీ లక్ష్మి, శ్రీరామచంద్ర ముర్తి, కె.రమేష్, సిద్ధం పాపారావు, సుబ్బారావు, చెరుకురి వెంకటేశ్వర్లు, ఎమ్.ఎల్.బి.శాస్త్రి, హరిబాబు, విజయలక్ష్మి, కె.వి.రమణరెడ్డి, పల్లపోలు పుండరికాక్షయ్య పాల్గొన్నారు.

# శివాలయం చైర్మన్‌గా ఒగ్గు వెంకటరామయ్య ప్రమాణ స్వీకారం






### చైర్మన్, పాలక మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన ఈవో

పొదిలి, మేజర్ న్యూస్: నిర్మామహేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్గా బుధవారం స్థానిక నిర్మామహేశ్వరస్వామి ఆలయంలో ఒగ్గు వెంకటరామయ్య ప్రమాణ స్వీకారం చేశారు. తోలుత శ్రీ పార్వతి సమేత నిర్మామహేశ్వర స్వామి ఆలయంలో నూతన పాలకమండలి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయశాఖ ఈవో నర్రా నారాయణరెడ్డి శివాలయం చైర్మన్ చే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పాలకమండలి సభ్యులు దుర్భాకుల లక్ష్మీనరసింహం, స్థానికొమ్ము హరనాథరెడ్డి, కుంచాల గీతాంజలి, వేల్పుల గీతాంజలి, దివ్వల హరిత, కేవల్ నారాయణ, శల్లిపూడి హైమావతి, నూతక్కి పార్వతి లచే ప్రమాణ స్వీకారం చేయించారు. బాధ్యతలు చేపట్టిన నూతన పాలక మండలకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన ఒగ్గు వెంకటరామయ్య మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు శివాలయం చైర్మన్ పదవి అప్పగించారన్నారు. ఇకనుంచి తన జీవితం నిర్మ మహేశ్వర స్వామికి అంకితమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి గట్టి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. తనకు పదవి వచ్చేందుకు కృషిచేసిన మండల టిడిపి నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎలక్ట్రానిక్- సేవా కేంద్రాలను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎలక్ట్రానిక్ సేవా కేంద్రాలను మంగళవారం ఉదయం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి మాట్లాడుతూ కోర్టు కేసు వివరాలను కక్షిదారులకు తెలియజేయటానికి ఎలక్ట్రానిక్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కోర్టు తీర్పులను ఈ-మెయిల్, వాట్సప్, ఎలక్ట్రానిక్ సేవల ద్వారా కక్షిదారులకు తెలియజేయవచ్చునని అన్నారు. 7వ ఆదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజా వెంకటాద్రి మాట్లాడుతూ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ, హైకోర్టు లీగల్ సర్వీస్ కమిటీ, సుప్రీంకోర్టు లేగల్ సర్వీస్ కమిటీ నుంచి ఉచిత లీగల్ న్యాయ సేవను ఎలా పొందాలో ప్రజలకు తెలియజేయడానికి ఎలక్ట్రానిక్ సేవా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. 3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి.పూర్ణిమ, 8వ అదనపు జిల్లా జడ్జి, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి జి.దినా, ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శైలజ, పి.ఎస్.జె న్యాయమూర్తి ఎస్ హేమలత, డిఎల్ఎస్ఎ సెక్రటరీ షేక్. ఇబ్రహీం షరీఫ్, ఎక్సైజ్ కోర్టు ఏ.డి. యమ్ ఎస్.కోమలవల్లి, 3 ఏ.డి. యమ్ న్యాయమూర్తి వి.నవ్యశ్రీ, పిడియమ్ న్యాయమూర్తి భాను సాయి. ఏ.ఎస్.జె న్యాయమూర్తి సిహెచ్.వి. రామకృష్ణ, న్యాయవాదులు, న్యాయసిబ్బంది పాల్గొన్నారు.

# ట్రావెల్ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర




కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో జీఎస్టీ ట్రావెల్స్ బస్సును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. కనిగిరి ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నేటి నుండి పామూరు, హైదరాబాద్ వరకు వయా కనిగిరి, పొదిలి, దర్శి, వినుకొండ మీదుగా వెళ్లనున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సతీష్ కుమార్, టీడీపి నాయకులు గోనా ప్రతాప్, షరీఫ్, నజీముద్దీన్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సుజాత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసి ఇటీవల బాపట్ల జిల్లా చినగంజాం మండలానికి బదిలీ అయిన కడలి సుజాతకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బాపట్లజిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. విధులపట్ల అంకితభావంతో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేసిన ఉపాధ్యాయురాలు సుజాతకు బాపట్ల జిల్లా ఉత్తమ టీచర్ అవార్డుకు ఎంపికవడంపై మండలంలోని ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులు పొగాకు పంటను తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపించాలని వ్యవసాయ అధికారి ఏ.తిరుమలరావు కోరారు. మండలంలోని జమ్మలమడక, మారెళ్ళ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కె.బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులందరూ వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్ పంటనమోదు చేయించుకోవాలని తెలియజేశారు. అదే విధంగా రైతులందరూ పొగాకు సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలన్నారు. మండలంలో ఎరువులు కొరత లేదని కావలసిన రైతులు రైతు సేవ కేంద్రం మరియు సొసైటీ ల ద్వారా ఎరువులు తీసుకోవాలన్నారు. రైతులందరూ వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించి దిగుబడి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ.తిరుమల రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రాధామణి, బాల వెంకటయ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వీరేపల్లి గ్రామంలో 'పొలం పిలుస్తుంది'



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా వ్యవ సాయాధికారిణి సత్యవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రతి ఏడాది భూసార పరీక్షలు చేయించుకుని అందుకు అనుగుణంగా ఎరువులు వాడాలని తెలిపారు. భూమిలో కర్బన శాతం పెంచుకోవాలని, అందుకోసం పచ్చిరొట్టె ఎరువులు జనుము జీలుగ విత్తనాలు వేసి పూత దశలో కలియదున్నాలని, విత్తనాలు సబ్సిడీలో పొందవచ్చని, రసాయన ఎరువులు పురుగుమందుల వినియోగం తగ్గించి సేంద్రీయ పద్దతులలో వ్యవసాయము చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నర్సోజీ, కందుకూరు ఏడిఏ కెవి శేషారెడ్డి,మండల వ్యవసాయాధికారి డి.విజయకుమార్, విఏఏ శైలజ, వెంకట్రావు, షారుక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కోటపాటి తిరుపతిరెడ్డి మృతికి సంతాపం : ఎంఈఓ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలం దొడ్డిచింతల గ్రామానికి చెందిన కోటపాటి తిరుపతిరెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఆయన మృతికి మండల విద్యాశాఖ అధికారులు గుర్రం పెద్దిరాజు రమణయ్యలు సంతాపం వ్యక్తం చేశారు. తిరుపతిరెడ్డి దొడ్డి చింతల గ్రామంలో ఎయిడెడ్ స్కూల్ స్థాపించి ఎందరో స్టూడెంట్స్‌కు విద్యాదానం చేసిన కోటపాటి తిరుపతి రెడ్డి స్వర్గస్తులయ్యారు. ఆయన మరణం చాలా బాధాకరం. వారి పవిత్ర ఆత్మకు ఆభగవంతుడు శాంతి ప్రసాదించాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అరటి సాగులో బిందు సేద్యం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లుపల్లి గ్రామంలో ఆత్మ వారి ఆధ్వర్యంలో ఉద్యాన రైతులకు అరటి సాగులో బిందు సేద్యం ద్వారా ఎరువులు అందించే ఫర్టిగేషన్ విధానంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన అసోసియేట్ డీన్ ఉద్యాన కళాశాల, చినలత్రపీ, కందుకూరు సివి విజయ భాస్కర్ మాట్లాడుతూ అరటిచెట్టు అధిక మొత్తంలో పోషకాలు అవసరం పడుతుంది. ఉద్యాన శాఖ అధికారి శ్వేత మాట్లాడుతూ అరటి పండు పరిమాణం, నాణ్యత పెంచుటకు తగు సలహాలు, సూచనలు చేశారు.




## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి: ఎస్ఐ

కొండేపి, మేజర్‌న్యూస్: వార్షిక తనిఖీలో భాగంగా కొండపి పోలీస్ స్టేషన్‌ను కొండపి సర్కిల్ ఆఫీస్‌ను బుధవారం కనిగిరి డియస్పీ ఇన్స్పెక్షన్ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను కేసులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్నటువంటి కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని కొండపి ఎస్సై బి.ప్రేమ్ కుమార్‌కి పలు సూచనలు చేసి రికార్డులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఎస్‌డిపిఓ కొండపి మండల మహిళా పోలీస్‌లకి గ్రామంలో జరిగే అసాంఘిక కార్యక్రమాల పట్ల వెంటనే సమాచారము ఇవ్వాలని అసాంఘిక కార్యక్రమాలు చేసేవారిపట్ల శాంతి భద్రతలకి విఘాతం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియచేశారు. ఎస్‌డిపిఓ కొండపి పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపి సిఐ సోమశేఖర్, కొండపి ఎస్సై ప్రేమ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక ఊరేగింపులో ఘర్షణ పలువురికి గాయాలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలపాలెం గ్రామంలో వినాయక చవితి పండగ సందర్భంగా వినాయకుడు నిమజ్జన ఊరేగింపు సమయంలో ఘర్షణ జరిగిందని స్థానిక ఎస్సై సింగంశెట్టి మల్లికార్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బాణ సంచాలు పేల్చినప్పుడు గ్రామంలో కొంతమంది పక్కకు వెళ్లి కాల్చమని చెప్పిన విషయంలో గొడవపడి ఇరువర్గాల వారు కర్రలతో కొట్టుకోవడం వల్లబనేని వెంకట కిషోర్ బాబు, కొంతమందికి, గవదకట్ల రమణయ్యకు, వారి కుమారుడికి దెబ్బలు తగిలి రక్త గాయాలు అయినవి. ఇరువురిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావు తెలిపారు.

## దేవరపాలెం హైస్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని దేవరపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంగిరెడ్డి నాగిరెడ్డి తండ్రిగారైన దివంగత గంగిరెడ్డి వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలలోని 30 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ బహుకరణ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోయపాటి శిరీషరాణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ లాయర్ నాగిరెడ్డి పాఠశాల విద్యార్థులకు ఈ యూనిఫామ్ బహుకరించటం వలన మన పాఠశాల పేరు జిల్లా స్థాయిలో అందరికీ తెలుస్తుందని తెలియజేసినారు. దాత లాయర్ నాగిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లోని మౌలిక వసతులకు మా వంతు సహాయము ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు బండి జ్యోతి మాట్లాడుతూ మా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ బహుకరించినందుకు నాగిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని విద్యార్థుల పట్ల వారికి ఉన్న త్యాగనిరతికి నా యొక్క ధన్యవాదములు అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెన్నపూసశేఖర్‌రెడ్డి, వెలుతుర్ల వెంకటేశ్వర్లు, ఉబ్బరపు ఎలమంద, పుత్తూరు బాలకృష్ణ, డీలర్ రామాంజనేయులు, గంగిరెడ్డి బ్రాల్రెడ్డి, రావులపల్లి నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఈ-పంట నమోదుపై రైతులకు అవగాహన

సి.ఎస్.పురం,మేజర్‌న్యూస్: రైతులు వేసిన పంటలకు వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి ఈపంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవ సాయ అధికారి పి.మధుబాబు అన్నారు. బుధవారం మండలంలోని కంభం పాడు, పెదరాజుపాలెం గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా గ్రామాల్లో వ్యవసాయ సహాయకులు చేస్తున్న పంట నమోదును పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు పంటభీమా వర్తిస్తుందని అదేవిధంగా ఖరీఫ్ సీజనులో సాగుచేసిన పంటలకు సెప్టెంబర్ 30వతేదీ వరకు అవకాశం ఉన్నట్లు తెలిపి వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి పంట నమోదు చేయాలని సూచించారు.

## శంకర్ కుటుంబానికి అండగా ఉంటా : గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పడమటి బజారులో కోటంశెట్టి శంఖర్ (30) అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ – లలిత్ సాగర్‌లు ప్రగాఢ సానుభూతి తెలియజేసి శంఖర్ కుటుంబ సభ్యులను ఓదార్చి, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. డాక్టర్ లక్ష్మీతో పాటు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఎ.యం.సి చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, పడమటి బజార్ టిడిపి నాయకులు ఉన్నారు.

## మహానేత వైయస్ఆర్ :ముత్యాల నారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతుభాంధవుడు, జనహృదయనేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం బెంగుళూరు నగరంలో హెచ్ఎస్ఆర్ లేఔట్ సమర్ధనం ట్రస్టు అనాథఆశ్రమం నందు మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీ సర్పంచ్,వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల భారతినారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ముత్యాల నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, నాయకులు ఆశ్రమంలోని వృద్ధులు, అనాథలు, వికలాంగుల మధ్య వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కటింగ్ చేసి పంచిపెట్టారు. అనంతరం సమర్ధనం ఆశ్రమంలో వృద్ధులకు పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల భారతినారాయణరెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, జి.రమణారెడ్డి, నాగిరెడ్డి, బి.రమణారెడ్డి, వెంకటరామిరెడ్డి, కృష్ణప్రసాద్, వైయస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## కోలాహలంగా వినాయక లడ్డు వేలం పాటలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో వినాయకుని లడ్డు వేలం పాటలు కోలాహలంగా జరిగాయి. స్థానిక బస్టాండ్ సెంటర్లోని భావన ఋషి దేవస్థానం ఆవరణలో మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జరిగిన వినాయకుని లడ్డూ వేలం పాటలో స్థానిక నెహ్రూ నగర్ పీర్లమాన్యం కు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ అనుముల చలపతిరావు అనే భక్తుడు వినాయకుని లడ్డూను 1లక్ష56 వేల రూపాయలకు వినాయకుడి లడ్డును దక్కించుకున్నారు. గత సంవత్సరం వినాయకుని లడ్డూ వేలం పాటలో శీలం రాజా రూ.1 10 లక్షలు దక్కించుకోగా, ఈసారి నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాటలో ఫోటోగ్రాఫర్ చలపతి వినాయకుని లడ్డూను కైవసం చేసుకుని, చీమకుర్తి టౌన్ రికార్డు నెలకొల్పారు. స్థానిక ఎమ్మెస్సార్ కాలేజీ వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద నిర్వహించిన వినాయకుడి లడ్డు వేలం పాటలో 1 లక్ష 12 వేల రూపాయలకు భీమనాదం శేషిరెడ్డి, సుబ్బారెడ్డి బ్రదర్స్ వినాయకుడి లడ్డును కైవసం చేసుకున్నారు. వినాయకుడి లడ్డును వేలంపాటలో దక్కించుకున్న ఆయా భక్తులను వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం పాటలో వినాయకుడి లడ్డుతోపాటుగా ఇంటి వరకు మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహ కమిటీ సభ్యులు, భక్తులు భారీగా హాజరయ్యారు.

# ప్రజా భద్రత కోసం డ్రోన్లతో నిఘా ఏర్పాటు: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల

బాపట్ల జిల్లా వ్యాప్తంగా గణేశుని ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు వినాయక విగ్రహాల ఊరేగింపులు,నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రత్యేక భద్రతా చర్యలు జిల్లా పోలీస్ అధికారులు చేపడుతున్నారు. ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, డ్రోన్ల సాయంతో ఊరేగింపు మార్గాలు, నిమజ్జన స్థలాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. డ్రోన్ల సాయంతో పై నుంచి చిత్రీకరిస్తూ, జనసమూహాల కదలికలను పరిశీలిస్తూ, ఏదైనా అనుమానాస్పద పరిస్థితి





కనబడితే వెంటనే తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ అనుమతితో 2,561 వినాయక విగ్రహాలను ప్రజలు ఏర్పాటు చేశారని తెలిపారు. వీటిలో ఎక్కువ శాతం వినాయక విగ్రహాలను వాడరేవు, రామాపురం, సూర్యలంక సముద్ర తీరాలతో పాటు పెనుమూడివారిది, ఎన్ఎస్‌పి కాలువల్లో నిమజ్జనం చేయనున్నారని చెప్పారు. అంతే కాకుండా పల్నాడు, గుంటూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల నుండి కూడా వినాయక విగ్రహాలు నిమజ్జనం కోసం జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. దానికి అనుగుణంగా నిమజ్జనాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.



## విఘ్నేశ్వరుని పూజలో ఎస్ఐ, నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో ఏనిమెట్ట జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహ మండపం నందు బుధవారం యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహకమిటీ నిర్వాహకులు ప్రముఖులను గణేష్ ఉత్సవ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి బియ్యం మినహా కిరాణా సామానులు సమకూర్చిన రాజాడాబా నిర్వాహకులు మారాసుల లక్ష్మీనారాయణ దంపతులకు అభినందనలు తెలిపారు. స్థానిక యస్ఐ యం.వి. నాయక్, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బి.వెంగయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, నాయకులు యన్.సి. మాల కొండయ్య, బొబ్బూరి రమేష్, ఏ.రామకృష్ణంరాజు, కె.వెంకట కొండయ్య, పోకల రవిచంద్ర, మహబూబ్ బాషా, రేనాటి వెంకటేశ్వర్లు, కటారు గోపి, కె.ప్రసాద్, పాశం రామకృష్ణ, యాళ్ల నరేంద్ర, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు ప్రతి బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన మండలంలో సమావేశం నిర్వహించడంలో భాగంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పథకాల అమలు జరగాలంటే అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి జరుగుద్దని తెలిపారు. మండలంలో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న పనుల పనితీరు గురించి చర్చించడం జరిగింది. క్లాప్ మిత్రాల శాలరీలు, పారుశుద్ధ్యం, గ్రామాల్లో తాగునీరు, ఉపాధి హామీ పనితీరు తదితర విషయాలపై సమావేశంలో చర్చించడం జరిగింది ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల తోటలకు ప్రభుత్వ అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని రైతులకు తెలియజేసి వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, డిప్యూటీ ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ కుమార్, వెలుగు ఏపిఎం జీవరత్నం, వెలుగు సీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జెఏసి ఛైర్మన్‌గా హరికృష్ణ



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఒంగోలు కార్యాలయంలో ప్రకాశం జిల్లాలో విద్యుత్ శాఖలో ఉన్నటువంటి కార్మిక సంఘాలను కలుపుకొని జేఏసీగా ఏర్పాటు చేయడం జరిగింది. జెఏసి ఛైర్మన్‌గా కనిగిరి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సిహెచ్ హరికృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జెఏసి ఛైర్మన్ హరికృష్ణ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించకుండా మేనేజ్మెంట్ కాలయాపన చేస్తున్నదని అన్నారు. కార్మిక సంఘాలకు గత్యంతరం లేని పక్షంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెల 15 నుండి సమ్మె ప్రారంభమవుతున్నదని, ప్రకాశం జిల్లాలోని ప్రతి ఒక్క విద్యుత్ కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మోటార్ బైక్‌ను ఢీకొట్టిన బొలెరో



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని పాత సముద్రం గ్రామానికి చెందిన పచ్చి పచ్చిగొర్ల రాజు అతనిభార్య కొండమ్మలు కుటుంబ అవసరాల నిమిత్తంపీ మోటార్ బైక్‌పై త్రిపురాంతకం వెళ్తుండగా త్రిపురాంతకం వైపు నుండి వినుకొండ వైపునకు బోలేరా వాహనం వేగంగా వస్తుండగా దానికంటే ముందు మరోహనం వెళ్తుంటే దానిని ఓవర్ చెక్ చేసి వెళ్లే క్రమంలో ఎదురుగా వస్తున్న మోటార్ బైక్ ను బొలెరో వాహనం ఢీకొట్టింది. దీంతో మోటార్ బైక్‌పై వస్తున్న రాజు (30), కొండమ్మలు (27) అక్కడికక్కడే మృతి చెందారు వీరికి ఇరువురు సంతానం విషయం తెలిసిన వెంటనే త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అస్సాను, ఎస్సై శివ బసవరాజ్ ప్రమాదం జరిగిన స్థలాన్ని చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ బసవరాజ్ తెలిపారు.



## అన్నదానంలో అన్నా రాంబాబు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని 17 బ్లాక్, 18 బ్లాక్ వినాయకుడు అన్నదాన కార్యక్రమంలో మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 17 బ్లాక్ ఇంచార్జి కరీముల్లా, 18 బ్లాక్ ఇన్చార్జి సయ్యద్ గఫూర్, వార్డు అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, 18వ బ్లాక్ అధ్యక్షుడు శీను, సిరాజ్, ఉత్తంకుమార్, సీఎం ఖాసీం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురువారెడ్డిని పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం టౌన్ 10వ బ్లాక్ నందు మాదిరెడ్డి గురువారెడ్డి ఇటీవల కాలంలో కాలికి శాస్త్ర చికిత్స చేయించుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూ రు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గురువారెడ్డి స్వగృ హానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. రాంబాబు వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మండల పరిషత్‌ని జడ్పీ సిఈవో తనిఖీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ప్రకాశం జడ్పీ సీఈవో డి.చిరంజీవి చిన్నగంజాం మండల పరిషత్ కార్యాలయన్ని బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అధికారుల హాజరై మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, ఇతర రికార్డులను పరిశీలించి కార్యాలయాల ఎంపిడిఓ విజయతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ రికార్డులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా వచ్చినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కటి సక్రమంగా నిర్వహించారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో డి.చిరంజీవి, ఎవో పూర్ణచంద్రరావు, ఇవోపిఆర్డి సుధాకర్, నిర్మలా, వేణు, బిందు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులపై కేసులు నమోదు చేయాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో పార్లమెంటు లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చిత్రపటాలను పెట్రోలు కోసి కాల్చడానికి నిరసనగా బుధవారం మార్కాపురం పట్టణం సిఐకి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షేక్ రిహానాబాను వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. లోక్ సభ ప్రతిపక్ష నాయకుడికి భారత రాజ్యాంగం ఒక క్యాబినెట్ మంత్రి హొదా కలిగినటువంటి నాయకుడు రాహుల్ గాంధీ చిత్రపటాలను కాలుస్తూ కాళ్లతో తొక్కుతూ ఇలాంటి అగత్యానికి పాల్పడినటువంటి బిజెపి నాయకులపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాల్సిందిగా మేము కోరుచున్నాము మార్కాపురం పట్టణంలో గడియార స్తంభం దగ్గర పోలీస్ స్టేషన్ ఎదురుగా బిజెపి నాయకులు రాహుల్ గాంధీ చిత్రపటాలను కాల్చినారు వీరిలో మార్కాపురం పట్టణ బిజెపి అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు మరియు మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు, శాసనాల సరోజినీ టి లక్ష్మి సతీష్ కుమార్, ప్రవీణ్, శివప్రసాద్, మురళి, రంగారావు, సుబ్బారావు, షబానా తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు. వీరిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సిఐకి విజ్ఞప్తి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

## గ్రామాలు అభివృద్ధి చెందాలి: నర్రా సుబ్బయ్య



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామాలలో అభివృద్ధి సారిచడంలో కార్యదర్శులు, సర్పంచులు, పారదర్శంగా కృషి చేయాలని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య సూచించారు. బుధవారం నిజాంపట్నం మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన పిడిఐ 1.0 మరియు పిఏఐ 2.0 మండల స్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ఎంపీడీవో ఎన్. కుమారస్వామి అధ్యక్షతన కార్యక్రమంలో సుబ్బయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వం ఇచ్చు జాతీయ గ్రామీణ పంచాయితీ అవార్డుల సాధించు దిశగా కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, డాక్టర్అంబేద్కర్ చిత్రపటాలకు పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్టా పోలేరమ్మ, ఇన్చార్జి ఎంపీడీవో ఎన్ కుమార్ స్వామి, ఎంపీటీసీ నాజర్ ఖాన్, ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## చాడ పెద్ద సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం ఉచిత వైద్య సేవ



కొమరోలు, మేజర్‌న్యూస్: చాడా పెద్ద సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం ఇంద్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు బుధవారం కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామపంచాయతీ నరసింహుని పల్లె గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు చాడ సుధాకర్ రెడ్డి, చాడ శివారెడ్డిలు, ఆయన మనుమడు డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవళి లతో కలసి చాడా పెద్ద సుబ్బారెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సుమారు 90 మందికి పైగా వైద్య సేవలను అందించారు. సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పెద్ద సుబ్బారెడ్డి గ్రామంలో రైతు బిడ్డగా ఉన్నప్పటికీ గ్రామ సమస్యల పైన అలాగే గ్రామంలోని ఇతరులకు ఏదైనా సమస్య వచ్చిన రాజకీయాలకు అతీతంగా పలుకుతూ పనులు చేపించే వారని, అందుకే ఆయన జ్ఞాపకార్థం సమీప గ్రామ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలియజేశారు. వీరిలో అవసరమైన రోగులకు అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో సతీమణి పుల్లమ్మ, స్వామి రంగారెడ్డి, భూపాల్ రెడ్డి, హర్ష, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




# గణనాథుని నిమజ్జనంలో గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజక వర్గం చీమకుర్తి మండలం జి.లక్ష్మీపురం గ్రామం లో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక వేడుకల్లో దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. స్వామివారి ఊరేగింపు సందర్భంగా పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. విఘ్నేశ్వరుని దయతో ప్రజలందరూ సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు, మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి: సీఎం



సూర్యప్రతినిధి, బాపట్ల: రాష్ట్రంలో రైతులకు అవసరమైన యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత రాకుండా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. రాష్ట్రంలో రైతులకు అవసరమైన యూరియా 70 వేల మెట్రిక్ టన్నులు లభ్యత ఉన్నదని ఆయన చెప్పారు. రైతులు ఆందోళన చందనవసరం లేదని 15వ తారీకు తర్వాత మరో 53 వేలమెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలి వెళ్లకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో యూరియా కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వ్యవసాయానికి అవసరమైన ఎరువులు సరఫరా చేయడానికి మైక్రో ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు చెప్పారు. బాపట్ల జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లావ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. రైతులను భయానికి గురి చేసేలా వ్యాపారులు ఎవరైనా ప్రవర్తించినా, అక్రమంగా యూరియాను నిల్వ చేసినా, పక్కదారి పట్టించినా పిడి యాక్ట్ ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయనిర్మల పాల్గొన్నారు. రాష్ట్రంలో యూరియాకు కొరత లేదని, ప్రస్తుతం 70 వేల మెట్రిక్ టన్నుల నిల్వలున్నాయని, ఈ నెలాఖరుకు మరో 1,80,000 మెట్రిక్ టన్నులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, ఆర్డీవోలు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబరులో 4273 మెట్రిక్ టన్నులు అవసరమని ప్రతిపాదించగా, ప్రభుత్వం 5155 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు సరఫరా చేసిందన్నారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టర్ కార్యాలయంలో 83310 57078 నంబరుతో ప్రత్యేక కాల్ సెంటరును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లలో బీసీలకు అధిక ప్రాధాన్యత


సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లలో బీసీలకు అధిక ప్రాధాన్యత రెండు బీసీలకు ఒకటి కాపు సామాజిక వర్గంకు, ఒకటి రెడ్డి సమాజా వర్గానికి. దర్శి రాజకీయ చరిత్రలో నలుగురికి రాష్ట్ర డైరెక్టర్ రావటం ఇదే ప్రథమం. టిడిపి బీసీలు పార్టీ అని మరోసారి రుజువు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన నూతన డైరెక్టర్లు. దర్శి మేజర్ న్యూస్. రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లలో దర్శి నియోజకవర్గంలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్రస్థాయి కార్పోరేషన్ డైరెక్టర్లు లో దర్శి నియోజకవర్గానికి చెందిన నలుగురికి స్థానం దక్కింది. దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావుకు రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రభుత్వం ప్రకటించింది. అదేవిధంగా తాళ్లూరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డికి నాటక నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి





వరించింది. కురిచేడు మండల టిడిపి మాజీ అధ్యక్షులు పిడతల నెమలయ్యకు ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి దక్కింది. దర్శికి చెందిన బిజెపి నాయకులు మాడపాకల శ్రీనివాసరావుకు కూడా ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సభ్యులుగా చోటు దక్కింది. టిడిపి పదవుల్లో బీసీలకు పెద్దపీట వేశారని నేడు కూడా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్లు నియమాకంలో కూడా బీసీలకు అధిక ప్రాధాన్యత ను ఇచ్చారని పలువురు అంటున్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రాష్ట్ర స్థాయి డైరెక్టర్లలో బీసీ సామాజిక వర్గమునకు చెందిన ఇద్దరు కు, కాపు సామాజిక వర్గానికి చెందిన ఒకరికి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒకరికి పదవులు లభించాయి. దర్శి చరిత్రలో నలుగురికి రాష్ట్రస్థాయి పదవులు రావడం ఇదే ప్రథమం అని పలువురు అంటున్నారు. తమపై ఎంతో నమ్మకంతో రాష్ట్రస్థాయి కార్పోరేషన్ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర స్థాయి బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు రాష్ట్ర స్థాయి పదవులు రావడానికి కృషి చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.



## ఒంగోలు డెయిరీని పునరుద్ధరించాలి

### ఒంగోలు ఎయిర్‌పోర్టుకు భూసేకరణ చేపట్టాలి

### సీఎంను కలిసి విన్నవించిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు డెయిరీని తిరిగి పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని, ఒంగోలు ఎయిర్‌పోర్ట్‌కు భూసేకరణ చేసి త్వరగా నిధులు కేటాయించాలని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించి జిల్లా, నియోజకవర్గ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## రాష్ట్ర వ్యవసాయ మిషన్ డైరెక్టర్‌గా 'నాగినేని'



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యవసాయ మిషన్ డైరెక్టర్‌గా అద్దంకి ఏఎంసి మాజీ ఛైర్మన్ నాగినేని రామకృష్ణను ప్రభుత్వం నియమించింది. మొత్తం పది మందితో కూడిన కార్యవర్గాన్ని బుధవారం సాయంత్రం ప్రభుత్వం విడుదల చేసింది. బాపట్ల జిల్లా తెదేపా ఉపాధ్యక్షులుగా, ధేనువకొండ గ్రామ ఉపసర్పంచ్‌గా పని చేస్తున్న ఈయన గతంలో నియోజకవర్గ సమన్వయకర్తగా, మండల తెదేపా అధ్యక్షులుగా పని చేశారు. ఈయన తండ్రి దివంగత నాగినేని వెంకయ్య అద్దంకి నియోజకవర్గ తొలి శాసనసభ్యులుగా పని చేశారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో చురుకైన కార్యకర్తగా పనిచేసిన ఈయనకు కూటమి ప్రభుత్వంలో అరుదైన గౌరవం దక్కినట్లు కార్యకర్తలు భావిస్తున్నారు.





## ఆర్వోబి, ఆర్‌యుబిలు త్వరితగతిన పూర్తి చేయాలి: ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: సికింద్రాబాదులో జరిగిన జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్‌టేటివ్ సమావేశంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఎంపి మాగుంట మాట్లాడుతూ ఒంగోలు పార్లమెంటు పరిధిలోని కరవది, ఒంగోలు, సూరారెడ్డిపాలెం, టంగుటూరు, సింగరాయకొండ స్టేషన్ల వద్ద మంజూరై నిర్మితమవుతున్న రైల్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలు త్వరితగతిన పూర్తిచేయుటకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఏర్పడినందున, అటు వ్యాపార స్తుల ఇటు ప్రజల ఉపయోగార్ధం, ఒంగోలు, టంగుటూరు, సింగరాయకొండ స్టేషన్లలో పలు రైళ్ళు నిలుపుదలతో పాటు ముఖ్యంగా గూడూరుకు నిత్యం చాలా ఆలస్యంగా వస్తున్న సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలు సకాలంలో వచ్చేందుకు మార్కాపురం, గిద్దలూరు, తర్లుపాడు, కంభం, దొనకొండ నిలుపుదల చేసిన రైళ్ళను పునరుద్ధరించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. రైల్వే జనరల్ మేనేజరు సానుకూలంగా స్పందించి సదరు స్టేషన్లకు సంబంధించిన బ్రిడ్జిల నిర్మాణం, రైళ్ళ నిలుపుదలకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# ఈ- పంట నమోదు తప్పనిసరి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోనిపొలం పిలుస్తుంది కార్యక్రమం కొండారెడ్డిపల్లి, లక్ష్మక్క పల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఖరీఫ్ 2025 సంవత్సరానికి సాగు చేసిన పంటలను లేదా సాగు చేయని బీడు భూములను తప్పనిసరిగా రైతులందరూ ఈ-క్రాప్ నమోదు లోనిక ి తీసుకురావాలని తెలియజేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ పంట నమోదుకు రైతులందరూ సహకరించాలని కోరారు. వ్యవసాయ శాఖ నందు పథకాలకు అర్హులు అవ్వాలంటే తప్పనిసరిగా ఈక్రాపు నమోదులో ప్రతి ఒక్క రైతు ఉండవలెను తెలియజేశారు. ఈ నెల 30వ తారీకు ఆఖరి తేదీ గనుక రైతులు ఈ క్రాప్ నమోదు పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. రీసర్వే గ్రామాల్లో జాయింట్ ఎల్‌పిస్‌ఉన్న రైతులు తమ విఆర్‌ఓని సంప్రదించి వారి భూములను విభజించుకోవాలని తెలియజేశారు. ఈ క్రాప్ నమోదులో ఉన్న రైతులకి వారి సాగుచేసిన పంటను బట్టి విస్తీర్ణం బట్టి రైతు సేవ కేంద్రం నుండి ఎరువులు ఇవ్వబడునని తెలిపారు. కలుజువ్వలపాడు వెటర్నరీ డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ పెయ్య దూడలు జన్మించడం కోసం గవర్నమెంట్ వారు 150 రూపాయలకే సెక్స్ సార్టెడ్ సెమెన్ అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె సూచించారు. అనంతరం రైతులు సాగుచేసిన వరి నారుమళ్ళను పరిశీలించి ఇనుపదాతులోపాలను సవరించడం కోసం అన్నబేధి, నిమ్మవుప్పు కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌ఏసుస్మిత, కొండారెడ్డిపల్లి, లక్ష్మక్క పల్లి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం నందు కిష్కిందపాలెం, జువ్వలపాలెం గ్రామముల నందు వ్యవసాయ శాఖ పొలం పిలుస్తుంది అనుకార్యక్రమం వి.నరేంద్రబాబు మండలవ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తడికలపూడి గ్రామంలో హార్టికల్చర్ ఆఫీసర్ కళ్యాణ చక్రవర్తి అరటి పంట క్షేత్ర సందర్శనం చేసి అరటి పంట టిష్యూ కల్చర్ గురించి రైతులకు వివరించారు. అరటిలో టిష్యూ కల్చర్ చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని రైతులకు తెలియపరిచారు. మండల వ్యవసాయ అధికారి ప్రతి ఒక్కరైతు మీ రైతు సేవ కేంద్రం నందు మీరు వేసిన పంటను ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ , వీహెచ్‌ఏ నవీన్, విజయ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.




## స్మార్ట్ మీటర్లు తొలగించి విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలి

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో పెరిగిన విద్యుత్ ఛార్జీలను వెంటనే అరికట్టాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. బుధవారం చీరాల తహసిల్దార్ కార్యాలయం వద్ద స్మార్ట్ మీటర్లు పెంచిన విద్యుత్ ఛార్జిలని వ్యతిరేకిస్తూ దళిత బహుజన నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ సుశీలకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగానాయకుడు జిలానీ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలను పెంచి పేద ప్రజలను దోపిడీ చేసిందన్నారు. అయితే ప్రస్తుతం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ప్రక్రియను నిలుపుదల చేసి విద్యుత్ చార్జీలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పెరిగిన నిత్యవసర ధరలు, వంట గ్యాస్ ధరలను పూర్తిగా అదుపు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇబ్రహీం, అబ్దుల్ ఖాదర్, కరిముల్లా, రహీం, వెంకటేశ్వర్లు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ రీసైక్లింగ్‌పై అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఐటిసి సౌజన్యంతో సార్డ్స్ సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలోని పిఎం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాలవ విజయలక్ష్మి అధ్యక్షతన 'వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పేపర్ రీసైక్లింగ్ అంటే పర్యావరణ రక్షణ అని ఈ అవగాహన ప్రతి ఒక్కరిలో కలగాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పేపర్ రీసైక్లింగ్‌కి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారని అన్నారు. రోజువారీ జీవితంలో పేపర్ వినియోగం విస్తృతంగా ఉండటం వల్ల వాడిన పేపర్‌ను చెత్తలో పారేయకుండా రీసైక్లింగ్ చేయడం ద్వారా అడవులను కాపాడటమే కాకుండా, నీరు, విద్యుత్ వంటి విలువైన వనరులను కూడా ఆదా చేయవచ్చునని అన్నారు. కార్యక్రమంలో పనికిరాని పాత పుస్తకాలు, పేపర్స్ సేకరించి రీసైక్లింగ్ అందించిన విద్యార్థులకు రీసైక్లింగ్ ఛాంపియన్‌గా ప్రథమ, ద్వితీయ, తృతీయ సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో శానిటేరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, సార్డ్స్ సంస్థ ప్రతినిధులు ఎలీషా, పవన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఏజెంట్లకు వృత్తి పన్ను రద్దు చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఎల్ఐసి ఏజెంట్లకు వృత్తి పన్నును రద్దు చేయాలని, ఎల్ఐసి ఏఓఐ నూతన కమిటీ డిమాండ్ చేసింది. ఏజెంట్లకు ఇచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్‌ను ఏజెంట్లుకు జీవితాంతం ఇవ్వాలని ,మెడి క్లైమ్ క్లబ్‌తో సంబంధం లేకుండా ప్రతి ఏజెంట్‌కు ఇవ్వాలని, పాలసీదారులకు బోనస్ పెంచాలని, కనిగిరి ఎల్ఐసి శాటిలైట్ యూనియన్ గౌరవాధ్యక్షులు పశ్యావుల వెంకట్ నారాయణ డిమాండ్ చేశారు. పాలసీదారుల ఎంట్రీ వయస్సు 50 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాలు వరకు పొడిగించాలని, పాలసీ దారులు తీసుకోవాలని పాలసీలను కొంత సులభతరం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లక్ష రూపాయలను బేసిక్ సమ్మర్డ్యుడ్ ఉంచాలని కూడా డిమాండ్ చేశారు. గౌరవాధ్యక్షులుగా పశ్యావుల వెంకటనారాయణ, కమిటీ అధ్యక్షులుగా వి.కె.రావు, ప్రధాన కార్యదర్శిగా ఏ.రాజశేఖర్ రెడ్డి, కోశాధికారిగా పువ్వాడి తిరుపతయ్యలను ఎన్నుకున్నారు. నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బి.శివయ్య ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా మీనిగ మధుసూదన్ రావు, ఎస్.వీర అంకయ్య, కె.అనూక్ బాబు, మేకల వెంకటేశ్వర్లు, రాయళ్ళ సుబ్బ రాయుడును కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు.



## మోడల్ పాఠశాలకు ఉపాధ్యాయ దినోత్సవ కానుక

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న 5 వ తేదీ జరుగునున్న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం- 2025ను పురస్కరించుకొని మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని భోగేశ్వర పేట కు చెందిన మోడల్ మండల ప్రాథమిక పాఠశాల(బిఆర్) ఉపాధ్యాయ సిబ్బంది సౌకర్యార్థం ఫైల్స్ స్టోరేజ్ ఇనుప బీరువాను దాతల వితరణ ద్వారా సమకూర్చుకోవటం జరిగింది. సుమారు రూ 10వేల విలువ గల ఆరు అడుగుల ఐరన్ సేఫ్ ను కీర్తిశేషులు మద్దుల భాస్కర రావు జ్ఞాపకార్థం వారి సతీమణి ఉదయశ్రీ మరి యు తనయుడు మద్దుల సోమశేఖర్ సంయుక్త ఆర్థిక సహకారం ద్వారా పాఠశాలకు సమకూర్చారు. పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో భట్టిప్రోలు మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజు దాతల సమక్షంలో రిబ్బను కత్తిరించి బీరువాను పాఠశాలకు అంకితమిచ్చారు. ఎంఈఓ ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలల సుసంపన్నానికి దాతల సహకారం ఎంతో మేలు చేస్తుందని దాతలను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ వనరుల సంరక్షణ-అభివృద్ధి సమాజంలోని ప్రతి పౌరునికి ముఖ్య బాధ్యత అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వై రమా కుమారి, ఆత్మూరి సుబ్బారావు,వాణిశ్రీ స్థానిక కె.వి హోమియో క్లినిక్ వైద్యులు కే. శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోషకాహార వారోత్సవాలు



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు జాతీయ పోషకాహార వారోత్సవాలను కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త టీ.మానస ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ జాతీయ పోషకాహార వారోత్సవాల ప్రధాన ఉద్దేశాలను వివరించారు. విద్యార్థుల స్థాయి నుండే మంచి పోషకాహారాలను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాలను మనం పరిరక్షించుకోవచ్చునని వారికి గుర్తు చేశారు. ఎలా పోషకాలు లేని మరియు మనకు హాని కలిగించేటువంటి జంక్ ఫుడ్స్‌ను తీసుకోవద్దని జాగ్రత్తలు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు కనుక ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు వారి వారి ఇంట్లో తయారుచేసిన ఆహార పదార్థాలు, ఆకుకూరలు, పండ్లు మొదలైన పోషకాలను అందించే తినుబండారాలను ప్రతిరోజు తినాలని తెలియజేశారు. అదేవిధంగా కూల్ డ్రింక్స్ విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మనకి అనారోగ్యాన్ని కలిగించే వాటిని కాకుండా, మనల్ని ఆరోగ్యవంతంగా వుంచే వాటిపై విద్యార్థిని విద్యార్థులు మక్కువ చూపాలని ఆ దిశగా విద్యార్థిని విద్యార్థులు ముందుకు సాగాలని చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## కలుపు నివారణకు చర్యలు చేపట్టాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చీర్లదిన్నె, బల్లిపల్లి గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు. ముందుగా ఆయా గ్రామాలలో సాగు చేస్తున్న కంది, సజ్జ ,పెసర పంటలను పరిశీలించారు. ఈ సంధర్భంగా మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతుండటం వలన కందిలో కలుపు సమస్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున రైతులు గుంటక లేదా గొర్రుతో అంతర కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది ఎల్.మాల్యాద్రి, వెంకటరెడ్డి, వినయ్, పశువైద్య సిబ్బంది వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించాలి: స్పెషలాఫీసర్ శ్రీనివాసరెడ్డి



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేసి నిర్దేశిత ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డివిల్ డిఓ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వాహణపై ప్రత్యేకదృష్టి పెట్టాలని ప్రభుత్వం చేపట్టిన పి4 సర్వే వేగవంతం చేయాలని గ్రనాల్లో తాగునీటి నివారణకు చర్యలు తీసుకోవాలని ఉపాధిహామీ పథకం పనులు పారదర్శకంగా ఉండాలని సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండేలా పర్యవేక్షిం చాలని గ్రామాల అభివృద్ధి ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక కృషి చేసి నిర్దేశిత సమయానికి ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డియల్ డిఓ శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఒ బ్రహ్మయ్య, ఎంఇఓ ప్రసాదరావు, ఏపీఓ శ్రీనివాసనాయక్, ఎపియం లక్ష్మీనారా యణ, డిప్యూటీ ఎంపిడిఒ రమణయ్య, అధికారులు పాల్గొన్నారు.

## కోడిపందేలలో 44 మోటార్ సైకిళ్ళు, 7 కోళ్ల స్వాధీనం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నర్సింగ్ హోం గ్రామంలో శివారు ప్రాంతంలో కోడిపందాలు ఆడుతున్నట్లు అజ్ఞాత వ్యక్తులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో జరుగుమల్లి ఎస్సై మీ మహేంద్ర తన సిబ్బందితో కలిసి కోడిపందాలు ఆడే స్థలంలోకి దాడులు చేపట్టారు ఈ దాడుల్లో కోడి పందాల రాయుళ్లు పోలీసులు వస్తున్నట్లు సమాచారం తెలియడంతో మోటార్ సైకిల్‌ను వదిలేసి పరారయ్యారు అయితే పోలీసులు సంఘటనలో 44 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లో తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు.